ధ్యానంతో ఒత్తిడి దూరం


ధ్యానం చేస్తున్న ఖైదీలు

చంచల్‌గూడ: ధ్యానంతో మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని రాష్ట్ర జైళ్లశాఖ డీజీ డా. సౌమ్యమిశ్రా ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నగరానికి చెందిన ఆర్ట్ ఆఫ్ లివింగ్, వ్యక్తిత్వ వికాస్ ఆధ్వర్యంలో చంచల్‌గూడ జైల్లో ఖైదీలకు ధ్యాన తరగతులు నిర్వహించారు.

ప్రేరణ పాఠశాలలో..

మలక్‌పేట: మలక్‌పేట ప్రభుత్వ క్వార్టర్స్‌లో ఉన్న ప్రేరణ స్పెషల్ స్కూల్లో శనివారం మెడిటేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఐక్యరాజ్యసమితి 'ఇంటర్నేషనల్ మెడిటేషన్ డే'గా 2024 డిసెంబర్ 21 తేదీని ప్రకటించిందని, మొట్ట మొదటి ఇంటర్నేషనల్ మెడిటేషన్ డే నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. లైట్ ఆర్గనైజేషన్ ఫౌండర్ శ్యామలదేవి, సరస్వతి ట్రస్ అధ్యక్షురాలు సర్వలక్ష్మి, థియేటర్ ఆర్టిస్ట్ శాంతారావు హాజరై మెడిటేషన్ వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు.

బూత్ కమిటీల పనితీరు భేష్


మాట్లాడుతున్న ప్రేమేందర్‌రెడ్డి

మన్సూరాబాద్: రంగారెడ్డి అర్బన్ జిల్లాలో బూత్ కమిటీలు చురుగ్గా పనిచేస్తున్నాయని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి అన్నారు. జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి అధ్యక్షతన ఎల్‌బీనగర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సభ్యత్వ నమోదు, బూత్ కమిటీల నివేదిక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 24, 25 లోపు డివిజన్ అధ్యక్షుల ఎన్నిక ప్రక్రియ జరగాలని, 27వ తేదీలోపు జిల్లా అధ్యక్షుడిని ఎన్నుకోవాలని సూచించారు. పోలింగ్ బూత్ కమిటీలు వందశాతం పూర్తయ్యేలా చూడాలని కోరారు. ప్రతి బూత్ కమిటీలో ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సుభాష్‌చందర్‌జీ, వన్‌పల్లి శ్రీనివాస్‌రెడ్డి, కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, రాఘవేందర్ రావు, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, నాయకులు రుద్రారపు శంకర్, పద్మారెడ్డి, గీతారెడ్డి, నాంపల్లి రామేశ్వర్ పాల్గొన్నారు.

నియామకం

నాగోలు: బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎల్‌బీనగర్ ప్రాంతానికి చెందిన చింతకింది స్వామికుమార్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ స్వామిగౌడ్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యార్థుల సమస్యల పరిస్కారానికి కృషిచేస్తానని అన్నారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే

ఎల్‌బీనగర్ మూడు సర్కిళ్ల పరిధిలో 92,833 దరఖాస్తులు

ఎల్‌బీనగర్: ఎల్‌బీనగర్ మూడు సర్కిళ్ల పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ముమ్మరంగా సాగుతోంది.నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టింది. లబ్ధిదారులను గుర్తించేందుకు నేరుగా సిబ్బంది వారి ఇళ్ల వద్దకు వెళ్తున్నారు. మూడు సర్కిళ్ల పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 92,833 దరఖాస్తు చేసుకున్నారు. అప్పట్లో దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలను కంప్యూటర్‌లో భద్రపర్చారు. వీటి ఆధారంగానే సర్వే జరుగుతోందని అధికారులు పేర్కొంటున్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం అత్యధికంగా ఎల్‌బీనగర్ సర్కిల్–3లో దరఖాస్తు చేసుకున్నారు. నాలుగు డివిజన్లలో 36,967 దరఖాస్తులు చేసుకోగా ఎల్‌బీనగర్ సర్కిల్–4లో 26,568, సర్కిల్–5లో 29,298 మంది అర్జీలు పెట్టుకున్నారు.

నాలుగు కాలమ్స్‌తోనే సర్వే..

సర్వే సిబ్బంది యాప్‌లో కేవలం నాలుగు కాలమ్స్ మాత్రమే ఉండడంతో సర్వే వేగంగా సాగుతోంది. సొంత స్థలం ఉందా? ఉంటే వాటికి సంబంధించిన దస్త్రాలు, ఇక్కడ నివాసముంటునారా లేదా? సొంత స్థలం ఉంటే ఇంటి ముందు నిల్చున్న ఫొటోలు తీసుకుని అప్‌లోడ్ చేస్తున్నారు. ఖాళీ స్థలం ఉందనే వివరాలు నమోదు చేశాక సంబంధిత వ్యక్తి పేరిట ఆ స్థలం ఉందా, ఇతర కుటుంబ సభ్యుల పేరిట ఉందా అనేది పూరించాలి. విద్యుత్ బిల్లును కూడా నిక్షిప్తపరిచాలి. స్థలం ఫొటో, డాక్యుమెంట్ పొందుపరచాలి. లబ్ధిదారులకు సరైన సమాచారం ఇవ్వకపోవడంతో వారివారి పనులకు వెళ్తున్నారు. దీంతో సర్వే సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ముందస్తు సమాచారం ఇచ్చినట్లయితే ఇళ్ల వద్దనే ఉంటామని పలువురు పేర్కొంటున్నారు.


వివరాలు సేకరిస్తున్న అధికారులు

దరఖాస్తుల వివరాలు..

డివిజన్	దరఖాస్తులు
నాగోలు	9,981
మన్సూరాబాద్	10,403
హయత్‌నగర్	10.015
బీఎన్‌రెడ్డినగర్	6,568
వనస్థలిపురం	4,915
హస్తినాపురం	7,666
చంపాపేట	5,612
లింగోజిగూడ	8,375
సరూర్‌నగర్	6,691
ఆర్కేపురం	6,562
కొత్తపేట	6,865
చైతన్యపురి	4,584
గడ్డిఅన్నారం	4,596
మొత్తం	92,833

మహిళల రక్షణకు ప్రాధాన్యం


సిబ్బందిని అభినందిస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

• రాచకొండ సీపీ సుధీర్‌బాబు

నాగోలు: రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో రాజీపడకుండా అహర్నిశలు కృషి చేస్తూ మహిళల రక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నామని కమిషనర్ సుధీర్‌బాబు అన్నారు. ఎల్‌బీనగర్ జోన్‌లో ఈ ఏడాదిలో మొత్తం 25 చైన్ స్నాచింగ్ కేసులు నమోదు కాగా క్రైమ్ సిబ్బంది, సీసీఎస్ ఎల్‌బీనగర్, ఐటీ సెల్ సహకారంతో విచారణ జరిపి అన్ని కేసులను పరిష్కరించిన అధికారులు, 18 మంది సిబ్బందిని శనివారం రాచకొండ కమిషనరేట్‌లో అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..కమిషనరేట్ పరిధిలో సీసీటీవీల ఫుటేజీలు కేసుల పరిష్కారంలో ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారు, చైన్ స్నాచర్లను ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ప్రవీణ్‌కుమార్, ఎస్‌ఓటీ డీసీపీ మురళీధర్, ఎస్‌ఓటీ అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహారెడ్డి, వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి పాల్గొన్నారు.

సమాజం పట్ల అవగాహన కల్పించాలి


విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

మలక్‌పేట: విద్యార్థులకు సమాజం పట్ల అవగాహన కల్పించాలని సైదాబాద్ మండల డిప్యూటీ ఈఓ తిరునగరి రాధాకృష్ణ అన్నారు. మలక్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన వార్షికోత్సవానికి ఆయన హాజరై మాట్లాడారు. ఇష్టపడి చదువుకోవాలన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి తగిన ప్రోత్సాహం అందించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సయ్యద్ మినాజుద్దీన్, ప్రధానోపాధ్యాయురాలు, హిమాయత్‌నగర్ డిప్యూటీ ఈఓ విజయలక్ష్మి, డిప్యూటీ ఐఓఎస్‌లు వరప్రసాద్ రెడ్డి, అస్రా ఫాతిమా, ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం శ్రీనివాస్, స్కూల్ చైర్మన్ ధనలక్ష్మి పాల్గొన్నారు.

నేడు ఆర్‌కేపురంలో మాతృవందన యాత్ర

దిల్‌సుఖ్‌నగర్: దేశం, ధర్మం కోసం జీవితాలను త్యాగం చేసిన వీరమణులు, ధీర వనితల చరిత్ర నేటితరం తెలుసుకునేందుకు విశ్వ హిందూ పరిషత్ యువతి విభాగం దుర్గా వాహిని ఆధ్వర్యంలో మాతృ వందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ వాణి సక్కుబాయి తెలిపారు. ఆదివారం కొత్తపేటలోని అష్టలక్ష్మి దేవాలయంలో భారీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. హిందూ యువతులు దాదాపు 2000 మంది ఈ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 వరకు కార్యక్రమం ఉంటుందని దేశం, ధర్మం, సంస్కృతి,సంప్రదాయం గురించి వివరిస్తామన్నారు. అనంతరం కొత్తపేట, దిల్‌సుఖ్ నగర్, చైతన్యపురి ప్రాంతాల్లో ర్యాలీ ఉంటుందన్నారు.

కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్, వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమాట రూ.15, వంకాయ రూ. 28, బెండ రూ. 48, పచ్చిమిర్చి రూ. 35, కాకర రూ. 38, బీర రూ. 55, క్యాబేజి రూ. 19, ఫ్రెంచిబీన్స్ రూ.47, క్యారట్ రూ. 25, దొండ రూ. 45, చిక్కుడు రూ. 50, గోకర రూ. 35, బీట్‌రూట్ రూ. 40, క్యాప్సికం రూ. 50, ఆలు రూ. 25, దోస రూ. 18, సొరకాయ రూ. 13, పొట్లకాయ రూ. 18, ఉల్లిగడ్డ రూ. 35, చామగడ్డ రూ. 37.

పోస్టర్ ఆవిష్కరణ

దిల్‌సుఖ్‌నగర్: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 100 వసంతాల ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆ పార్టీ కార్యవర్గ సభ్యుడు ఆందోజ్ రవీంద్రచారి పిలుపునిచ్చారు. సరూర్‌నగర్ మండల కార్యదర్శి బాతరాజు నరసింహ ఆధ్వర్యంలో శనివారం కొత్తపేట బాబూ జగ్జీవన్‌రామ్ భవనం వద్ద ఉన్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహం దగ్గర ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి 100 సంవత్సరాలోకి అడుగు పెడుతుందన్నారు. దేశంలో 100 సంవత్సరాల ఉద్యమ పార్టీగా సీపీఐ ఖ్యాతి పొందిందన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని వాడవాడలో బస్తీలలో ఎర్ర తోరణాలు అలంకరించి జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి ఫైమీద, గ్యార క్రాంతికుమార్, మదిలేటి, వినోద్ కుమార్, గంగాధరి శ్రీనివాస్, పూజారి అనిత, పార్వతమ్మ, వెంకన్న పాల్గొన్నారు.


పోస్టర్లను విడుదల చేస్తున్న ఆందోజ్ రవీంద్రచారి

రామానుజన్ సేవలు ఆదర్శనీయం


ప్రదర్శనను తిలకిస్తున్న గోవర్ధన్‌రెడ్డి

హయత్‌నగర్: గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ సేవలు ఆదర్శనీయమని హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్‌బాబు అన్నారు. రామానుజన్ జయంతిని పురస్కరించుకుని శనివారం కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గణితశాస్త్రంలో రామానుజన్ చేసిన అద్భుతమైన ప్రయోగాలతో దేశం ప్రతిష్ఠ పెరిగిందన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు నరసింహా, అవేస్, మల్ల, మధు, బాలనర్సింహా, విద్యాసాగర్, అపర్ణా యతుర్వేది, రమాదేవి, దుర్గాప్రసాద్, వెంకటేశ్వర్లు, యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

చంపాపేటలో..

సైదాబాద్: శ్రీనివాస రామానుజన్ విద్యార్థులకు ఎప్పటికీ ప్రేరణగా నిలుస్తారని శ్రీత్రివేణి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని చంపాపేటలోని పాఠశాలలో శనివారం 159 గణితశాస్త్ర నమూనాల చార్టులు, మోడల్స్ రూపంలో చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. నిత్యజీవితంలో భాగమైన గణితశాస్త్రం పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు.

కొత్తపేట పాఠశాలలో..

నాగోలు: విద్యార్థులకు మొట్టమొదటి గురువులు తల్లిదండ్రులేనని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ అన్నారు. శనివారం కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చిన్నప్పటి నుంచే సమాజం పట్ల అవగాహన కల్పించాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజేందర్ రెడ్డి, పాఠశాల చైర్మన్ స్వాతి, ఉపాధ్యాయులు కృష్ణరెడ్డి, గణేష్, నాయకులు తోట మహేందర్ యాదవ్ పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న సక్రిబాయి

సైదాబాద్: సేవాలాల్ బంజారా సంఘం పదవ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆదివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహిస్తున్న మహాసభను విజయవంతం చేయాలని సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సక్రిబాయి పిలుపునిచ్చారు. శనివారం ఐఎస్‌సదన్ డివిజన్ పరిధి సింగరేణి కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్ర మోతీలాల్ నాయక్ ఆధ్వర్యంలో బంజారాల అభివృద్ధి, వారి సమస్యల పరిష్కారానికి పదేళ్లుగా కృషి చేస్తున్నామన్నారు. గిరిజన హక్కులు, రిజర్వేషన్లు, బంజారా భాష లిపిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని కోరారు. మహాసభకు సింగరేణి కాలనీ నుంచి 300 మంది గిరిజన మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో తరలివెళ్తారన్నారు. ఈ సమావేశంలో శాంతిబాయి, సరితాబాయి, సుశీలబాయి, శాంతి, దేవి, అలివేలు, శారద, సరోజ, జయమ్మ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి


నియామక పత్రాలు అందజేస్తున్న నాయకులు

సైదాబాద్: బూత్‌స్థాయి నుంచి బీజేపీ బలోపేతానికి కృషి చేస్తున్నామని సైదాబాద్ డివిజన్ శక్తికేంద్రం ఇన్‌చార్జ్ రమన్‌సింగ్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని బూత్ నెంబర్ 3, 10, 11లకు నూతన అధ్యక్షులుగా వెంకట్ రాజ్, సాయికృష్ణ, లోకేష్‌ను నియమించి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్నివర్గాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, నరసింహ, శ్రీకాంత్‌రెడ్డి, సందడి సురేందర్‌రెడ్డి, వి.వినోద్‌గౌడ్, గజానంద్, సుధీర్‌రెడ్డి, లక్ష్మీ పాల్గొన్నారు.

రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

ఎల్‌బీనగర్: నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు వేయాలని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. శ్రీరాంనగర్ కాలనీ నుంచి సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ వరకు వేస్తున్న తారురోడ్డు పనులను శనివారం ఆయన ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీవాసులకు ఇబ్బందులు రాకుండా పనులు పూర్తి చేయాలన్నారు. డివిజన్ పరిధిలో అధ్వానంగా ఉన్న రోడ్లను మళ్లీ వేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్పొరేటర్ వెంట ఏఈ రాజ్‌కుమార్, కాలనీవాసులు వెంకటరెడ్డి, సత్యనారాయణ , సుశీల్‌కుమార్, వెంకటేష్‌గుప్తా, వర్క్స్ ఇన్‌స్పెక్టర్ సంజీవరెడ్డి ఉన్నారు.


రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

ఘనంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు


చిన్నారులకు కేక్ తినిపిస్తున్న బండారు వెంకటరమణ

చైతన్యపురి: వైఎస్సార్‌సీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్‌ఆర్‌సీపీ సేవాదళ్ విభాగం తెలంగాణ అధ్యక్షుడు బండారు వెంకటరమణ ఆధ్వర్యంలో అమ్మ ఫౌండేషన్ ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో చిన్నారులతో కలిసి కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. ఆశ్రమ విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్కోలు శివ, కుమార్, ముకేష్, వంశీ, ఈశ్వర్, మహేష్, అర్జున్ పాల్గొన్నారు.

నాగోలు: కొత్తపేట డివిజన్ న్యూమారుతినగర్‌లో శనివారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగన్ అభిమానులు శివశంకర్‌రెడ్డి, శ్రీకాంత్, రమేష్, సురేష్ కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు.


కేక్ కట్ చేస్తున్న జగన్ అభిమానులు

నూతన కానిస్టేబుళ్లకు శిక్షణ తరగతులు

నాగోలు: రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎంపికైన పోలీస్ కానిస్టేబుళ్లకు ఎల్‌బీనగర్ అల్కాపురిలోని ట్రాఫిక్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్(టీటీఐ)లో శనివారం ట్రాఫిక్ విధులపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ అర్జున్, ఎస్‌ఓపీ అల్లూరయ్య, ఎస్సై మనోహర్ ట్రాఫిక్ నియంత్రకు చేపట్టాల్సిన విధులు, మోటార్ వాహన చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఇన్‌స్పెక్టర్ అమరవర్ధన్‌రెడ్డి, ఏఎస్సై సోమనాథ్ రమేష్ పాల్గొన్నారు.

గోడ కూలి బైక్‌లు ధ్వంసం

చైతన్యపురి: ప్రహరీ కూలి ద్విచక్ర వాహనాలు ధ్వంసమైన సంఘటన శనివారం చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కొత్తపేటలో టిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో జేసీబీతో మట్టి పనులు చేస్తుండగా ప్రభాత్‌నగర్ వెళ్లే రహదారి పక్కనున్న పండ్ల మార్కెట్ ప్రహరీ కూలిపోయింది. దీంతో గోడ పక్కన పార్కు చేసిన సుమారు 20 ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. ప్రమాద సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదు.

విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలి

చంపాపేట: విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని డీఆర్‌డీఎల్ శాస్త్రవేత్త డాక్టర్ అశోక్ విజయన్ పేర్కొన్నారు. చంపాపేటలోని రవీంద్రభారతి గ్లోబల్ పాఠశాలలో నిర్వహించిన రాప్సోడీ– 2024 వార్షికోత్సవ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఫోక్, వెస్ట్రర్న్, శాస్త్రీయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రీ ప్రైమరీ చిన్నారులు ప్రదర్శించిన క్రేజీ ఫ్రాగ్స్, భూమ్..భూమ్ భోలో నృత్యాలతో పాటు హ్యాపీనెస్ అనే రూపకం ప్రదర్శన ఉమ్మడి కుటుంబంలోని బంధువుల మధ్య ఉండే ఆత్మీయ అనుబంధం గురించి ప్రదర్శించిన నాటకం ఆలోచింపచేసింది. తెలంగాణ ప్రధాన పండగలైన బోనాలు, బతుకమ్మ ఆటాపాటలతో హోరెత్తించటంతో ఆ ప్రాంతంలో పండగ వాతావరణం నెలకుంది ఈ కార్యక్రమంలో రవీంద్రభారతి విద్యా సంస్థల చైర్మన్ సుబ్రహ్మణ్యం , అకాడమిక్ డైరెక్టర్ రాణి, జోనల్ ఇన్‌చార్జి బాబు రావు, ప్రిన్సిపల్ సరిత పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న శాస్త్రవేత్త డాక్టర్ అశోక్ విజయన్

శ్రీలీల సందడి



కొత్తపేటలో నూతనంగా ఏర్పాటైన శ్రీ వైభవం షాపింగ్ మాల్‌ను శనివారం సినీనటి శ్రీలీల ప్రారంభించారు.చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ఫైనాన్స్ కమిషన్ సభ్యులు సంకేపల్లి సుధీర్‌రెడ్డి, చలమల్ల కృష్ణారెడ్డి, ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధధీరజ్ రెడ్డి పాల్గొన్నారు.
– దిల్‌సుఖ్‌నగర్